క్లుప్తంగా

మహిళలకు చీరలు పంపిణీ



వెల్దుర్తి: క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళలకు డప్పు, చర్మకారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు ఆదిరాల ఆదాం ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు చీరలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేయటం ఆనందంగా ఉందని చెప్పారు.

వైభవంగా రాధాకృష్ణుల కల్యాణం



అమరావతి: స్థానిక శ్రీహనుమత్ గీతామందిరంలో వైభవంగా రాధాకృష్ణుల కల్యాణం శుక్రవారం నిర్వహించారు. కల్యాణాన్ని బృందావనం ఆదిత్య నరసింహమూర్తి నిర్వహించారు. తొలుత విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, లగ్నాష్టకాలు, కల్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. ఇరవై మంది దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. సాయంత్రం అత్యంత వైభవంగా రాధాకృష్ణుల గ్రామోత్సవం నిర్వహించారు. గీతామందిర ధర్మకర్త వలివేటి చంద్రమౌళీ పర్యవేక్షించారు.

సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన మమతకు అభినందనలు



వెల్దుర్తి: రాష్ట్ర స్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థిని కందుకూరి మమతను ఉపాధ్యాయులు అభినందించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం పద్మ, పోతురాజు, గైడ్ టీచర్ సుజాత శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28న కడపలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రాజెక్టును ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, సభ్యులు మహేష్, ముత్యాల పాపిరెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



రెంటచింతల: గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ మోడల్ స్కూల్, ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్ కె.పాపయ్య, ఎస్.మోహన్ సూచించారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ దాసరి చౌడేశ్వరి హాజరయ్యారు. రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేర్ల ముత్తయ్య, ఉపాధ్యాయులు పి.సర్తాజ్‌బేగం, ఎస్. భాగ్యమేరీ, ఆంజనేయులు, జి.శ్రీధర్, ఎం.శ్రీనివాసులు, జి.లింగయ్య, బీఎల్ తిరుపతమ్మ పాల్గొన్నారు.

అడిగొప్పుల జెడ్పీ పాఠశాలలో..

దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పుల జెడ్పీ హైస్కూల్‌లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రభుత్వ విప్ పీఆర్కే



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అందరూ కలసి క్రిస్మస్ వేడుకలను జరుపుకోవటం ఎంతో అభినందనీయమన్నారు. తన వంతుగా ఎటువంటి సాయమైన చేస్తానన్నారు. వారితో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ స్థాయిలో జరిగిన విందులో ఆయన పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

రాష్ట్రంలో విద్యాభివృద్ధిలో భాగంగా ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పిస్తూ ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చర్యలు ప్రతి పేద కుటుంబంలోని విద్యార్థికి మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 90 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఉచిత ట్యాబ్‌లు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓలు వేముల నాగయ్య, అల్లి సురేష్, స్కూల్ హెచ్‌ఎం రామారావు, కౌన్సిలర్ మందా సంతోష్, కలివెల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

పట్టణంలోని 31వ వార్డులో శుక్రవారం అనేకుల ప్రార్థనా మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు పాల్గొన్నారు. అనంతరం జరిగే కార్యక్రమంలో మహిళలు చీరలు పంపిణీ చేశారు.

రెంటచింతలలో..

రెంటచింతల: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి.బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని అంతోనివారి కాలనీలో ఉన్న హెర్మోన్ ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ దాసరి చౌడేశ్వరి హాజరై కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాస్టర్స్ సమస్యలను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించనున్నటుపేర్కొన్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ కొమ్ము నాగేశ్వరరావు, ఎస్.అంతోని, డి.బాల జోజి, జోసఫ్, కోటిరెడ్డి, ప్రభుదాసు, సుందరరావు, ఏసోబు పాల్గొన్నారు.

అభివృద్ధే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల రూరల్: అభివృద్ధే మా లక్ష్యం, గత టీడీపీ పాలన కంటే వైఎస్సార్ సీపీ పాలనలో భారీ స్థాయిలో కరాలపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కరాలపాడులో సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... గత టీడీపీ హయాంలో గ్రామాన్ని పట్టించుకోలేదని, నేడు అభివృద్ధి, సంక్షేమం కలిపి రూ.43.50 కోట్ల ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, సర్పంచి చల్లా శివారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, పల్నాడు యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఇల్లూరి వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ అన్నబోతుల గురవారెడ్డి, సొసైటీ అధ్యక్షులు నంబూరి పుల్లారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తార్ సీతరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మద్దసాని రమణారెడ్డి, మాజీ సర్పంచి బుర్రి వెంగళరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు బుర్రి సీతారామిరెడ్డి, బుర్రి అంబిరెడ్డి, గ్రామ కన్వీనర్ అబ్దుల్లా, ముసలయ్య, షేక్ ఉమ్మర్, కోటా కిరణ్, మోజాల యోగయ్య పాల్గొన్నారు.

26 నుంచి ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం

కారెంపూడి: ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని డ్వామా పీడీ, మండల ప్రత్యేక అధికారి జి.జోసెఫ్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రాపై వివరాలు వెల్లడించారు. ఈ నెల 26వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు క్రీడలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 15 ఏళ్ల పైబడిన అందరూ కూడా క్రీడల్లో పాల్గొనవచ్చన్నారు. సచివాలయ, గ్రామ స్థాయి, తర్వాత మండల స్థాయిలో పోటీలు జరుగుతాయని చెప్పారు. తర్వాత నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడా పోటీలు జరుగుతాయని వివరించారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి రూ.36 వేల నుంచి రూ.50 వేల వరకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు బహూకరించడం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ పి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

మాచవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి తలపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 26 నుంచి మండలంలో పోటీలు నిర్వహిస్తామని, ఆన్‌లైన్లో పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు ఆటలు పోటీల్లో పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు శివాయాదవ్, మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ సీహెచ్ లక్ష్మయ్య, ఈఓపీఆర్డీ వెంగళరావు పాల్గొన్నారు.

రెంటచింతల: గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డీడీఓ, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టీమ్ ఫార్మషన్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, వెబ్స్ మీటింగ్ యాప్ డౌన్ లోడ్‌పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, ఈఓపీఆర్డీ జి.అనంత కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేద్దామని పార్టీ సీనియర్ నాయకుడు బూడిద శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి పెద మల్లుస్వామి, ప్రత్యేకాధికారి గబ్రూనాయక్, ఎంపీడీఓ సరోజనీదేవి, ఎంఈఓ వేముల నాగయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, కందుల శివారెడ్డి, బూడిద సైదులు, ముక్కా గురవయ్య, శ్రీను నాయక్, ఈఓపీఆర్డీ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, దస్తగిరి, సుజాత, పీఈటీ ఎక్సమస్ జాన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



దుర్గి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ప్రతినిధులు తదితరులు



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ఎంపీపీ చౌడేశ్వరి, ఉపాధ్యాయులు

రెంటచింతల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకువచ్చి విద్యావ్యవస్థలో సాంకేతిక విప్లవానికి నాంది పలికినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. సర్పంచి పేర్ల చౌడమ్మ, ప్రిన్సిపాల్ మోహన్ హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేర్ల ముత్తయ్య, ఉపాధ్యాయులు పి.సర్తాజ్‌బేగం, ఎస్. భాగ్యమేరి పాల్గొన్నారు.

పేద విద్యార్థులు డిజిటల్ విద్యతో రాణింపు

దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యను పరిచయం చేయడం సీఎం జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమైందని పలువురు నేతలు పేర్కొన్నారు. దుర్గి, ముటుకూరు, అడిగొప్పల, ఓబులేశునిపల్లె జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఈఓపీఆర్డీ జీఎల్‌ఎస్ గుప్తా, సర్పంచి రాయపాటి మాణిక్యం, ఎస్‌ఎంసీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎ.బుచ్చిబాబు, చలవాది సత్యనారాయణ, జంగా కొండలు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు



మాచవరం: ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా కూరాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాచవరం మొయిన్ స్కూల్‌లో శుక్రవారం ఎస్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కె.రాంబాబు, ఆర్థిక కార్యదర్శిగా మద్దూరి భీమారావు, పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజల గుండెల్లో కొలువైన నేత సీఎం జగన్

దుర్గి: పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం రాత్రి సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని గ్రామాలలో కేక్ కట్ చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అడిగొప్పలలో సర్పంచి నలబోతు వెంకటేశ్వర్లు, నాలి రామయ్య ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముటుకూరులో ఎంపీపీ ఏసూరి సాయిశంకర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు టి.నాగేశ్వరరావు, ఎంపీటీసీ పి.వెంకటరామయ్య, కొల్లి హనుమయ్య, కట్టబోయిన రవి, లింగ గురవయ్య తదితరులున్నారు. ధర్మవరం, ఆత్మకూరు, కోలగుట్ల, కంచరగుంట, ఓబులేశునిపల్లె గ్రామాలలో సీఎం జగన్ జన్మదినాన్ని ఘనంగా జరిపారు.

మెరిసిన గిరిజన ఆణిముత్యం



నవీన్‌నాయక్



ప్రదీప్

విజయపురిసౌత్: మాచర్ల మండలంలోని చింతలతండా గ్రామానికి చెందిన రమావత్ హనుమానాయక్, శ్యామల దంపతుల కుమారుడు రమావత్ నవీన్‌నాయక్ ఏపీ స్టేట్ పోలీస్ రిక్రూట్‌మెంట్ నిర్వహించిన పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎస్ఐ అర్హత సాధించాడు. విజయపురిసౌత్ ఎన్‌ఆర్‌హెచ్ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఏపీఆర్ జూనియర్ కళాశాలలో, డిగ్రీ గుంటూరులో చదివాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఆ తరువాత విడుదల చేసిన ఏపీ పోలీస్ బోర్డు ప్రకటించిన ఎస్ఐ ఫలితాలలో సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. నవీన్ నాయక్ తండ్రి హనుమానాయక్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ ముగ్గురు పిల్లలను కష్టపడి చదివించాడు. పెద్ద కుమార్తె రమావత్ కుసుమ స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తుండగా రెండో కుమార్తె కల్పన ఎంబీబీఎస్ పూర్తి చేసి అమలాపురంలో హౌస్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తోంది. కుమారుడు నవీన్‌నాయక్ ఎస్ఐ పోస్టుకు ఎంపికయ్యాడు. దీంతో పోటీ పరీక్షలు తను అనుకున్న లక్ష్యానికి చేరుకోవటంతో నవీన్‌నాయక్‌ను అభినందించారు.

ఎస్ఐ పరీక్షల్లో ప్రదీప్ విజయం

కారెంపూడి: స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన వంగవరపు ప్రదీప్ సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. జోన్ 3 పరిధిలో ఎస్ఐ రాత పరీక్షలో 224 మార్కులు సాధించి ఎస్ఐగా ఎంపికయ్యాడు. బీటెక్ పూర్తయిన తర్వాత 2019లో ఫైర్ కానిస్టేబుల్ ఎంపికయ్యాడు. ఎస్ఐ కావాలనే పట్టుదలతో ఎస్ఐ పరీక్షలకు సన్నద్ధం అయ్యానని నా శ్రమ ఫలించి సివిల్ ఎస్ఐగా ఉద్యోగం సాధించానని ప్రదీప్ పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే ప్రదీప్ తండ్రి ఫర్టిలైజర్ షాపు నిర్వహిస్తుండగా తల్లి ప్రభావతి వెలుగు సీసీగా పనిచేస్తున్నారు.

బాధిత కుటుంబానికి రూ.లక్ష సాయం



ఆర్థిక సాయాన్ని అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వెల్దుర్తి: వైఎస్సార్ సీపీకి చెందిన కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. మండలంలోని గంగలకుంటకు చెందిన కంచర్ల యల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థిక సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు మృతిడి భార్య అనంతమ్మకు రూ.లక్ష సాయాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచి కంపసాటి శివయ్య, ఎస్.కోటిరెడ్డి, తోట ఆంజనేయులు, బి.శ్రీను నాయక్, పి.వెంకటనారాయణ, మంత్రు నాయక్ పాల్గొన్నారు.

తండాలో బోరు బావి ఏర్పాటుకు చర్యలు

వెల్దుర్తి: మండలంలోని వజ్రాలపాడు తండాలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు బోరు బావి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటటంతో గతంలో వేసిన బోర్లు పనిచేయకపోవటంతో తండా ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. తండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరు వేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచి కంపసాటి శివయ్య, ఎంపీటీసీ రమావత్ బాలునాయక్, చిన్ని నాయక్, లింగాల రాఘవాచారి, సబ్బసాని కోటిరెడ్డి, తోట ఆంజనేయులు, నాగరాజు, బాణావత్ శ్రీను నాయక్, పోలకం వెంకట నారాయణ, మంత్రునాయక్ పాల్గొన్నారు.

మోదీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ర్యాలీ

పిడుగురాళ్ల: మోదీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పిడుగురాళ్ల పట్టణంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా సెంటర్ నుంచి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... పార్లమెంట్‌లో 46 మంది సభ్యులను సస్పెండ్ నిరసన తెలియజేశామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, మోదీ హటావో, దేశ్‌కి బచ్చావో, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, మోదీ ఫాసిస్ట్ విధానాలను ఎండగడదామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు టి.శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు జె.కృష్ణానాయక్, పీడీఎం నాయకులు కె.శ్రీనివాసరావు, భారత బచ్చావో నాయకులు ఎస్‌కే సద్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యలమందారెడ్డి, ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జేసీ శ్యాంప్రసాద్



కంది పంటను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్

పిడుగురాళ్లరూరల్: రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. మండలంలోని జూలకల్లులోని రైతు భరోసా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కందుల కొనుగోలుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ... కందులను గ్రామ రైతు భరోసా కేంద్రంలోనే కొనుగోలు చేయటం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.7 వేల మద్దతు కల్పించినట్లు వివరించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పల్నాడు వ్యవసాయ శాఖ అధికారి మురళీ మాట్లాడుతూ రైతులకు అవసరమైన కందులు, శనగలను రాయితీపై రైతులకు సరఫరా చేయటం జరుగుతుందని చెప్పారు. శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం కంది పంటలో మారుకా మచ్చ పురుగు ఉందని, ఈ పురుగు వలన రైతులు పంట నష్టపోతారని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శివకుమారి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ వరలక్ష్మి, పిడుగురాళ్ల తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీఓ కాశయ్య, ఏడీఏ కృష్ణదేవరాయలు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి ఇనుముక్కల పావులమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు అంకమయ్య ఎంపిక



జిల్లా స్థాయిలో బహుమతి అందుకుంటున్న అంకమయ్య

మాచవరం: రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు మాచవరం జెడ్పీ స్కూల్‌కు చెందిన సైన్స్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు దావల అంకమయ్య ఎంపికయ్యారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం నిర్వహించిన పల్నాడు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో అంకమయ్య తయారు చేసిన ఆధునిక వీధి దీప స్తంభాలు ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో బహుమతి లభించింది. ఈనెల 28, 29 తేదీల్లో కడప నగరంలో నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌కు హాజరు కానున్నారు. అంకమయ్యను జిల్లా సైన్స్ ఆఫీసర్ ఏఏ మధుకుమార్, హెచ్‌ఎం సురేష్‌బాబు అభినందించారు.

దుర్గి జెడ్పీహెచ్ ఉపాధ్యాయుడు రమేష్..

దుర్గి: పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన పల్నాడు జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మండల కేంద్రమైన దుర్గి జెడ్పీహెచ్ ఉపాధ్యాయుడు ఆలేటి రమేష్ టీచర్ కేటగిరి నుంచి ప్రథమస్థానాన్ని పొందినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు పి.కోటేశ్వరమ్మ తెలిపారు. ఈ నెల 29న కడపలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అర్హత సాధించినట్లు చెప్పారు.

హత్య కుట్రకు నిరసనగా రాస్తారోకో

పట్టణంలో మానవహారం



బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న బీసీ నేతలు, వైఎస్సార్ సీపీ నాయకులు

మాచర్ల: టీడీపీ హత్యా రాజకీయాలకు పాల్పడుతోందని వైఎస్సార్ సీపీ బీసీ నాయకులు ఆరోపించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మన్నెయ్యపై హత్యాయత్నానికి నిరసనగా ర్యాలీ, రాస్తారోకో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు కె.కోటయ్య, వి.జాని, బి.మరియమ్మ, అంజి, మున్సిపల్ మాజీ చైర్మన్లు బి.ఏడుకొండలు, టి.కిషోర్, వైఎస్సార్ సీపీ నాయకుడు బూడిద శ్రీను మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికి కోల్పోయి, వైఎస్సార్ సీపీ బీసీ నాయకులపై హత్య కుట్రకు పాల్పడటం దారుణమని చెప్పారు. ఇటువంటి రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఖండించి టీడీపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో ఆయా మండలాల నాయకులు భారీ స్థాయిలో పాల్గొని బస్టాండ్ సెంటర్‌లో దాదాపు గంటసేపు రాస్తారోకో చేశారు. బ్రహ్మారెడ్డి హత్యా రాజకీయాలు, కుట్రలు మానుకోవాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పెద్ద మల్లు స్వామి, జిల్లా గొర్రెల పెంపకం దార్ల సొసైటీ అధ్యక్షుడు బూడిద సైదులు, సర్పంచులు ఆరికట్ల చంద్రశేఖర్‌రెడ్డి, నోముల కృష్ణ, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు మందా సంతోష్, వేల్పుల గురవయ్య, షేక్ సుభాని, మస్తాన్, అనంతరావమ్మ, మాజీ కౌన్సిలర్ వేముల కల్యాణి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పి.గురుబ్రహ్మం, చిన్న పాల్గొన్నారు.